క్లుప్తంగా

మడకశిర సీఐ మనోహర్ బదిలీ

మడకశిర: మడకశిర అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్ సీఐ మనోహర్‌ను బదిలీ చేస్తూ డీఐజీ షిమోషి ఉత్తర్వులు జారీ చేసినట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. ఆయన్ను గుంతకల్లు వన్‌టౌన్‌కు బదిలీ చేశారు. మడకశిర అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్ తొలి సీఐగా ఆయన పని చేశారు. అయితే ఆయన స్థానంలో సీఐగా పోలీస్ ఉన్నతాధికారులు ఎవరినీ నియమించలేదు. బదిలీ అయిన సీఐ మనోహర్ త్వరలోనే ఇక్కడి నుండి రిలీవ్ కానున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

యువకుడికి గాయాలు

సోమందేపల్లి: మండలంలోని నాగినాయని చెరువు తండా సమీపలో కొండపై నుంచి జారి పడి రవితేజ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. గురువారం సెలవు కావడంతో కొండ ప్రాంతంలో ప్రకృతి అందాలు తిలకించడానికి స్నేహితులతో కలిసి వెళ్లాడు. అయితే కొండపై నుంచి కాలు జారి కిందపడంతో తలకు గాయాలయ్యాయి. తోటి స్నేహితులు అతన్ని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

జపానంద సేవలు ఆదర్శనీయం



దుస్తులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్

పావగడ: జపానంద స్వామిజీ సేవలు ఆదర్శనీయమని స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్ కొనియాడారు. ఉత్తర కర్ణాటక జిల్లాలోని గోకాక్, అథని, రాయదాగ్ తాలూకాలకు చెందిన సుమారు 3 వేల వరద బాధితుల కుటుంబాలకు అందించే నిత్యావసర సరుకల కిట్లు సిద్ధం చేస్తున్న రామకృష్ణ సేవాశ్రమాన్ని గురువారం ఎమ్మెల్యే సందర్శించారు. అనంతరం బాధిత మహిళలకు అందించే చీరలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేరళలోని వయనాడు, ఉత్తర కర్ణాటకలోని వరద బాధితులకు రెండో దశ సరుకుల కిట్లు అందిస్తుండడం స్వామిజీ ఉదారతకు నిదర్శనమన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

హిందూపురం: పట్టణంలోని సూగూరు సడ్లపల్లిలో వెలసిన పురాణతన ఆంజనేయ స్వామి ఆలయ పునః నిర్మాణానికి దాతలు విరాళాలు అందజేస్తున్నారు. ఇందులో భాగంగానే సడ్లపల్లి బీసీ వెంకటరెడ్డి రూ.1,00116ను గురువారం అందించారు. కార్యక్రమంలో శివారెడ్డి, శ్యామరావు, వెంకటేష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, అంజన్నప్ప ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ వితరణ



మైక్‌సెట్‌ను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

గుడిబండ: మండల కేంద్రలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, 2005–06 విద్యా సంవత్సరంలో 10వ తరగతి వరకూ చదివిన పూర్వ విద్యార్థుల తరుఫున రూ.50 వేలు విలువ చేసే మైక్ సెట్, సౌండ్ సిస్టంను వితరణ చేశారు. గురువారం పాఠశాల హెచ్‌ఎం గోవిందప్పకు మైక్ సెట్‌ను పూర్వ విద్యార్థులు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చదువుకున్న బడి రుణం తీర్చుకోవాలనే సంకల్పంతోనే అందరూ కలసి మైక్ సెట్‌ను బహుమతిగా అందిస్తున్నామన్నారు. అదే విధంగా సర్పంచ్ కరుణాకర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.20 వేల విలువ చేసే రైటింగ్ ప్యాడ్‌లను అందజేశారు.

లేపాక్షి: మండలంలోని చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మైక్‌సెట్ ఏర్పాటు కోసం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి రూ.15 వేలను వితరణ చేశారు. అదేవిధంగా పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ నందిని బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం కరణం రమామణి సేవా ట్రస్ట్ నిర్వాహకులు కరణం రమానందన్ మిత్ర మండలి మైక్‌సెట్, రెండు స్టాండ్ ఫ్యాన్లు, రెండు మౌత్ స్పీకర్, ఒక డెస్క్ పాఠశాలలో ఏర్పాటు కోసం రూ. 50 వేలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ చెన్నకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రొళ్ల : రత్నగిరిలో త్రివర్ణ రూపంలో దర్శనం ఇస్తున్న కాళికాంబాదేవి



హిందూపురం: వైఎస్సార్‌సీపీ ఆఫీసు వద్ద స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ టీఎన్.దీపిక

త్రివర్ణ శోభితం

సాక్షిబృందం: 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గురువారం హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. దేశ స్వాతంత్య్రం కోసం పోరాటాలు చేసిన యోధుల త్యాగాలను వక్తలు గుర్తు చేశారు. దేశ నాయకుల వేషధారణలు, చిత్రపటాలతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.



పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న సబ్ కలెక్టర్ అపూర్వభరత్



హిందూపురం: సంతేబిదనూర్ హైస్కూల్‌లో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాము



హిందూపురం: సీఅండ్ఐజీ కాంపౌండ్ చర్చి వద్ద స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు



హిందూపురం: పెన్షనర్స్ అసోసియేషన్ ఆఫీసు వద్ద ..



హిందూపురం: గాంధీజీ విగ్రహం వద్ద నివాళు లర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు



పెనుకొండలో బాబయ్య దర్గా తరపున ఊరేగిస్తున్న పొడవైన మువ్వన్నెల జెండా



లేపాక్షి: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వెంకటరత్నమ్మ



హిందూపురం: రైల్వే పోలీసుస్టేషన్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న పోలీసులు



పరిగి ఎంపీడీఓ కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎంపీపీ సవిత



గోరంట్ల: మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగుర వేస్తున్న ఎంపీపీ ప్రమీల



రొద్దం సచివాలయం-1 వద్ద జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్ రూప



అమరాపురం: ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో జెండాను ఎగుర వేస్తున్న ఎంపీపీ ఈరన్న



లేపాక్షి: జాతీయ నాయకుల ఫొటోలతో విద్యార్థుల ర్యాలీ



సోమందేపల్లి: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా ఎగుర వేస్తున్న ఎంపీపీ గంగమ్మ



పావగడ: గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్



మడకశిర రూరల్: వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో జెండాను ఎగరవేస్తున్న డీన్ సరోజినిదేవి



అమరాపురం: వలస గ్రామంలో 500 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ



చిలమత్తూరు: పోలీస్‌స్టేషన్‌లో జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న ఎస్‌ఐ మునీర్‌అహ్మద్



మడకశిర: తహసీల్దార్ కార్యాలయంలో గాంధీ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



మడకశిర: గౌడనహళ్లి ఉన్నత పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థినులు



మడకశిర: ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలో ...



రొళ్ల : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జెండా ఎగుర వేస్తున్న జెడ్పీటీసీ అనంతరాజు



గుడిబండ: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



అగళి: మండల కేంద్రంలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు



పెనుకొండ : కోర్టు ఆవరణలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న న్యాయమూర్తులు

మాజీ సీఎం జగన్‌ను కలిసిన నాయకులు



బెంగళూరు విమానాశ్రయంలో మాజీ సీఎం వైఎస్ జగన్‌ని కలిసిన వైఎస్సార్‌సీపీ మీడియా కోఆర్డినేటర్ ప్రణయ్‌రెడ్డి



మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన హిందూపురం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు సల్మాన్

హిందూపురం: నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తాడేపల్లిలోని జగన్ నివాసం, బెంగళూరు విమానాశ్రయంలో కలిసి హిందూపురం పార్టీ పరిస్థితులు వివరించినట్లు నాయకులు తెలిపారు. పార్టీని బలోపేతం చేస్తూ అందరూ సమన్వయంతో కష్టపడి పనిచేయాలని, మంచి రోజులు వస్తాయని జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు

మడకశిరరూరల్: స్వర్గీయ పీఈటీ క్లైమెంట్ హని జ్ఞాపకార్థం కుమారుడు శాంతి సమరసింహ టెన్త్‌లో మంచి మార్కులు సాధించిన పాఠశాల విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. మంగళవారం నీలకంఠాపురం ఉన్నత పాఠశాలలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి చేతుల మీదగా విద్యార్థిని వైష్ణవికి రూ.4 వేలు నగదును అందజేశారు. అదే విధంగా ఆమిదాలగొంది పాఠశాలలో ఎంపీపీ కవిత, సర్పంచ్ గీత విద్యార్థిని శృతి తంద్రికి నగదు బహుమతిని అందజేశారు. రాళ్లపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థి దర్శన్‌కు ఒక్కొక్కరికి రూ.4 వేల నగదు చొప్పున నగదు ప్రోత్సహ బహుమతులను అందజేశారు. తమ తండ్రి పని చేసిన పాఠశాలల్లో ఆయన జ్ఞాపకార్థం మంచి మార్కులు పొందిన విద్యార్థులకు రూ.4 వేల నగదు ప్రోత్సహక నగదు బహుమతులను ప్రతి ఏడాది అందజేస్తున్నామని మడకశిర తహసీల్దార్ కార్యాలయం జూనియర్ సహాయకుడిగా పని చేస్తున్న శాంతి సమరసింహా తెలిపారు.

దారి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

మడకశిరరూరల్: మండలంలోని ఛత్రం పంచాయతీలోని వేణుగోపాలస్వామి ఆలయానికి, తులసీదామ వృద్ధాశ్రమానికి దారి సౌకర్యాం కల్పించాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు వృద్ధులతో కలిసి గురువారం వినతిపత్రం అందించినట్లు ఆశ్రమ వ్యవస్థాపకుడు తిమ్మప్ప తెలిపారు. ఆశ్రమానికి దారి ఏర్పాటు చేయించే విధంగా చూస్తామని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు హామీ ఇచ్చారన్నారు. దేవదాయశాఖ అధికారులతో కూడా మాట్లాడతామన్నారు.

ప్రతిభకు పురస్కారం



సబ్‌కలెక్టర్ అపూర్వభరత్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న వీఆర్‌ఓ రాము



మంత్రి సవిత చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఎస్‌ఐ గోపీ



అవార్డు అందుకున్న లైబ్రేరియన్ మహబూబ్‌బాషా



తిరుపతిలో ఉత్తమ సేవా అవార్డును అందుకుంటున్న ట్రాన్స్‌కో డీఈ సుబ్రహ్మణ్యప్రసాద్



అవార్డు అందుకుంటున్న ఏఈ వెంకటేశులు

ప్రోటోకాల్ పాటించరా?

రొద్దం: మండలంలోని చెరుకూరు, రెడ్డిపల్లి గ్రామాల్లో ప్రధానోపాధ్యాయులు ప్రోటోకాల్ పాటించడం లేదని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు తమను ఆహ్వానించకపోవడంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఇప్పటికే ఎంపీడీఓకు ఫిర్యాదు చేశామని సర్పంచులు పేర్కొన్నారు. రెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో ఎస్‌ఎంసీ కమిటీ ఎన్నికలపై కూడా తమకు సమాచారం ఇవ్వలేదని సర్పంచ్ రామాంజి ఆవేదన వ్యక్తం చేశారు. చెరుకూరులో జెండా ఆవిష్కరించడానికి ఆహ్వానం లేదని సర్పంచ్ సుభాషిణి శేఖర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము వైఎస్సార్‌సీపీ మద్దతుతో గెలిస్తే ప్రోటోకాల్ వర్తించదా? అని మండిపడ్డారు. అధికారులు రాజకీయాలు చేయకుండా నిబంధనలు పాటించాలన్నారు.



మడకశిర మార్కెట్‌లో పూలు కొనుగోలు చేస్తున్న ప్రజలు



అరటి పిలకలు కొనుగోలు చేస్తున్న దృశ్యం

నేడు వరలక్ష్మీ వ్రతం

మడకశిర రూరల్: ప్రతి ఏటా శ్రావణ మాసం రెండో శుక్రవారం జరుపుకునే వరలక్ష్మీవ్రతం సందర్భంగా మడకశిర పట్టణంలోని మార్కెట్ కిటకిటలాడింది. పూలు, అరటి పిలకలు, పండ్లు తదితర వాటిని పెద్ద ఎత్తున ప్రజలు కొనుగోలు చేశారు. వివిధ అమ్మవారి ఆలయాల్లోనూ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అయితే పూలతో పాటు పండ్ల ధరలు కూడా అధికంగా ఉన్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.